# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 11 డిసెంబర్ 2024 , పేజీలు 07


### కాంగ్రెస్ ప్రభుత్వం కాదు

## ప్రజల ప్రభుత్వం ఇది

### ... ఇంచార్జ్ ఆడే గజేందర్




**తలమడుగు డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్ :**

రైతులను మహిళలను యువతను ప్రతి ఒక్కల్లను సమానంగా చూసే ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమని బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ప్రజా పాలన సంబరాలను బోథ్ నియోజకవర్గ స్థాయి సంబరాలుగా ప్రతి మండలం నుంచి మంగళవారం రోజు తలమడుగు మండలంలోని ఉండం ఆయుష గార్డెన్‌లో పురస్కరించుకోవడం జరిగింది. బోథ్ ఇన్చార్జ్ ఆడే గజేంద్ర మాట్లాడుతూ మాటల ప్రభుత్వము కాదు మనది చేతుల ప్రభుత్వం అంటూ మన పార్టీ నాయకులు కార్యకర్తలు తలెత్తుకొని తిరగాలని అన్నారు. ( మిగితా 2లో )

### విపంచాయతీ ఎన్నికలలో భాగంగా

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలు తెలుపండి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



2 లో

### క్రీడాకారులు అత్యుత్తమ క్రీడా ప్రతిభతో

## ఉన్నత స్థాయికి ఎదగాలి



### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



క్రీడాకారులు పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సి.ఎం. కప్-2024 పోటీలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ మండలంలో గల ప్రాణహిత స్టేడియంలో నిర్వహించిన మున్సిపల్ స్థాయి క్రీడా పోటీలకు జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వరు, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. ఎల్.వి. సూర్యనారాయణ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, క్రీడా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ( మిగితా 2లో )

### ఈ నెల 13 లోగా గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్

## కేంద్రాలపై అభ్యంతరాలు తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రె

**ఆసిఫాబాద్ ప్రతినిధి ,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 13వ తేదీలోగా గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ లతో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే 2వ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 335 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం గ్రామపంచాయతీ వార్డులు 2 వేల 874 ఉన్నాయని, వార్డుల ఎన్నికల కొరకు సరిపడా సిబ్బంది వివరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లాలో అన్ని



గ్రామపంచాయతీలలో ఈ నెల 6న ప్రచురించడం జరిగిందని, ఈ నెల 12న అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు సూచనలు అందించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 13వ తేదీ వరకు వ్రాతపూర్వకంగా తెలియజేయాలని, పోలింగ్ కేంద్రాలలో అదే రోజున ఎన్నికల అనంతరం కౌంటింగ్ ఉంటుందని, సరైన వెలుతురు ఉండేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ ఎన్నికల

## నిర్వహణకు పటిష్ట చర్యలు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సవరించిన ఓటరు జాబితా ప్రకారము నాలుగు కొత్త గ్రామ పంచాయతీలు కలుపుకొని మొత్తం 400 గ్రామపంచాయతీలో 3368 వార్డుల్లో 3368 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పెరిగిన కొత్త గ్రామ పంచాయతీలలో ఖానాపూర్ మండలంలోని రంగపేట, కడెం మండలం న్యూ ధర్మాజీపేట, తానూర్ మండలం కళ్యాణి, కుబీర్ మండలం రాంసింగ్ తాండ గ్రామాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2,33,687 మహిళా ఓటర్లు, 2,12,517 పురుష ఓటర్లు, 15 మంది ఇతర ఓటర్లతో కలుపుకొని మొత్తం 4,46,219 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ ఓటరు జాబితా పై ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు ఉన్నట్లయితే మండల స్థాయిలో జరగబోవు సమావేశంలో రాత పూర్వకంగా అధికారులకు వివరిస్తే, వాటిని విచారించి తుది జాబితాను ప్రకటిస్థామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిఎల్పిఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, గంద్రత్ రమేష్, సిరికొండ రమేష్, గాజుల రవి, మజార్, నరేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### షాదిఖానా భూమి కబ్జా చేసిన వారిపై

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - కబ్జాదారులతో ప్రాణహాని ఉంది.
### - అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి
### - కాంగ్రెస్ మైనార్టీ నాయకుల డిమాండ్




**బెల్లంపల్లి,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని శంషీర్ నగర్ లో గల షాదీఖానా భూమిని కబ్జా చేసిన వారిపై జిల్లా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముస్లీం మైనార్టీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెసిడెంట్ ఎం డీ అమానుల్లాఖాన్, కాంగ్రెస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ గౌస్‌లు మాట్లాడారు. 1999లో నాటి టీడీపి ప్రభుత్వం శంషీనగర్ బస్తిలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 170 పీపీ లో రెండు ఎకరాల భూమి నాటి ప్రభుత్వం షాదిఖానా నిర్మాణం కొరకు ఇచ్చిందన్నారు. మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి రూ,,7 లక్షలు కూడా శాదీఖానా నిర్మాణం కొరకు కేటాయించారని తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో పోలీస్ ,రెవెన్యూ మున్సిపల్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఒక ఎకరం 14 గుంటల భూమి షాదిఖానాదని నిర్ధారించారని మిగతా 26గుంటల భూమి స్వాధీన పరచుకోవాల్సి ఉందని తెలిపారు. ( మిగితా..2లో )

## క్రీడాకారులు అత్యుత్తమ క్రీడా ప్రతిభతో

# ఉన్నత స్థాయికి ఎదగాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మొదటి పేజీ తరువాయి...**

ఈ క్రమంలో తెలంగాణ క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్రీడల కోటా క్రింద అన్ని ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడం జరుగుతుందని తెలిపారు. సి.ఎం. కప్ పోటీలలో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో



గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ఈ నెల 12వ తేదీ వరకు జరగనున్న మండల, మున్సిపాలిటీల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన అందించిన వారికి తగు శిక్షణ అందించి అంతర్రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందని. తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం జరుగుతుందని, క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనతో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అధికారులు, పి.ఈ.టి.లు / పి.డి.లు, సీనియర్ క్రీడాకారులతో ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ అధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో కృషి చేసి క్రీడాపోటీలు సమర్థవంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, చేసే పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, కలిసి పని చేయడం, స్నేహభావం, గెలుపు-ఓటములను సమానంగా తీసుకోవడం తెలుస్తుందని తెలిపారు. యువత మాదక ద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు లోను కాకుండా పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల తహశిల్దార్ శ్రీనివాస్, నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్, చైర్పర్సన్ వేణు, మండల విద్యాధికారి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## షాదిఖానా భూమి కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

నాడు మున్సిపల్ అధికారులను కొంతమంది రెవెన్యూ అధికారులను మహ్మద్ ఫాతిమా భీ,మహ్మద్ తాజ్,మొహ్మద్ మహెబూబ్‌లు మభ్యపెట్టి కోర్టుకు తప్పుడు ధృవీకరణ పత్రాలు చూపించి కోర్టును మోసంచేసి స్టే ఆర్డర్ తెచ్చారనివారు ఆరోపించారు. ఈ విషయంపై తాము సమాచార హక్కు చట్టం ప్రకారం మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల్లో సంప్రదించగా ఇంటి నంబరు ఒకచోట భూమి ఒక చోట ఉందని అది షాదిఖానా భూమికి సంబంధించిన ఇంటి నెంబర్ కాదని వారు పేర్కొన్నారు. షాదిఖానా భూమి కబ్జా విషయమై తాము ప్రశ్నిస్తే తమను చంపుతామని సదరు వ్యక్తులు బెదిరిస్తున్నారని తెలిపారు. షాదిఖానాకు చెందిన 26 గుంటల భూమిని 59లక్షలకు తాజ్, మహబూబ్, ఫాతిమాబీలు కలిసి అమ్ముకున్నారని వారు స్పష్టం చేశారు. షాదిఖాన భూమి కబ్జా చేయడమేకాకుండా ఆ పక్కన గల మరో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా వీరు కబ్జా చేసి ఫ్లాట్లుగా చేసి విక్రయాలు కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,బెల్లంపల్లి ఆర్డీవో పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి భూ ఆక్రమణ ధారులపై కేసు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ విషయంపై రామగుండం పోలీస్ కమిషనర్ కు, మంచిర్యాల డిసిపి, బెల్లంపల్లి ఏసీబీకుకబ్జాదారులపై ఫిర్యాదున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మైనార్టీ నాయకులు ఎండీ సాదిక్, అఫ్జల్‌బాబ,ఎండీఅనీఫ్‌తదితరులు పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ ప్రభుత్వం కాదు

# ప్రజల ప్రభుత్వం ఇది

### ... ఇంచార్జ్ ఆడే గజేందర్

**మొదటి పేజీ తరువాయి...**

మన ప్రభుత్వం వచ్చాక 50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని రూ. 500 కే గ్యాస్ సౌకర్యం కల్పించామని 200 యూనిట్ల ఉచిత కరెంటు రైతులకు రూ. 2 రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని అన్నారు. ఏడాదిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఇంకా మనకు సమయం ఉంది ఒక్కొక్కటి పూర్తి చేస్తూ గ్రామ గ్రామాన మండలాల వారీగా బాధ్యతలు తీసుకొని ప్రతి గ్రామాన్ని మండలాన్ని బోథ్



నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిద్దామని అన్నారు. లక్ష రుణమాఫీ చేయడానికి ఎంతోకాలం పట్టింది మనం రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసి యువకులకు జాబ్ క్యాలెండర్ ను సైతం విడుదల చేశామని ఇలా ఏ ప్రభుత్వం కూడా జాబ్ క్యాలెండర్ను విడుదల చేయలేదని అన్నారు. పార్టీలో ఎన్ని అంతర్గత దాపరికాలు ఉన్న ప్రజల దగ్గర మనమంతా ఒక్కటిగా ప్రజలను కాపాడుతూ వాళ్లను అభివృద్ధి పరిచేలా మనమంతా కలిసికట్టుగా పని చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజేశ్వర్, మాజీ లు జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మల్లెపూల నరసయ్య,బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్రం సత్యవతి కోటేశ్,అధికార ప్రతినిధి పసుల చంటి,నాయకులు శ్రీధర్ రెడ్డి,ప్రకాష్ రావు,అశోక్,ప్రవీణ్ రెడ్డి, రాఫిక్, వెంకన్న యాదవ్, నరేష్, సంభశివ్,నవీన్, గంగారాం,మాధవ్,రఘు,బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సాయి కిరణ్ నాయకులు కార్యకర్తకు పాల్గొన్నారు.

---

## విద్యార్థులు చదువుతో పాటు

# క్రీడల్లోనూ రాణించాలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళ వారం రోజున సిఎం కప్ క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడ పోటీల ప్రారంభానికి ఖానాపూర్ పట్టణ, మరియు మండల నాయకులు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించామని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలని సూచించారు. మంగళవారం




రోజున మండల స్థాయి క్రీడా పోటీలు జరిగుతాయని, బుదవారం రోజున ఖానాపూర్ పట్టణ స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనీకేని దయానందే , పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కౌన్సిలర్ నాయకులు జన్నారపు శంకర్ , నాయకులు తోట సత్యం , ఎంపీడీవో సునీత ,ఎంపీఓ రత్నాకర్ రావు , ఎంఈఓ ప్రేమ్ సాగర్ , పంచాయతీ సెక్రటరీ లు, ఉపాధ్యాయులు, పీఈటీలు, మండలాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

---

## పంచాయతీ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలు తెలుపండి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,డిసెంబర్10, సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో గుర్తించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని 311 గ్రామపంచాయతీలలో 2 వేల 730 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 4 లక్షల 67 వేల 157 మంది జనాభా ఉండగా 3 లక్షల 84 వేల 746 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 650 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో 2 వేల 574 పోలింగ్ కేంద్రాలు, 141 తాత్కాలిక, 15 ప్రైవేట్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ నెల 12వ తేదీ లోగా ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే స్వీకరించాలని, 13న అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, 16వ తేదీన తుది జాబితా ప్రచురణ కొరకు ఆమోదం పొంది 17వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సు సరిపడా అందుబాటులో ఉన్నాయని, బ్యాలెట్ పేపర్ల ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ ను గుర్తించడం జరిగిందని, డివిజనల్, జిల్లా స్థాయిలో ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి

# ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కామన్ పెల్లికి చెందిన కార్మికుడు కామెర దుర్గయ్య అనే కార్మికుడు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కామన్ పల్లి గల్ఫ్ కార్మిక సంఘం సమితి నాయకులు తలా ఇంత పోగు చేసుకున్న నాలుగు వేల రూపాయల డబ్బులను ఆ కుటుంబానికి మంగళవారం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారిని ఆదుకోవడం గల్ఫ్ సంక్షేమ సమితి లక్ష్యం అన్నారు. అందజేసిన వారిలో గల్ఫ్ కార్మికుల వ్యవస్థాపకులు జునుగురు నాగరాజు, జునుగురు వెంకటేష్, జాడి కిరణ్, పసుల రాజన్న, కోడిజుట్టు రాజేష్, కేతనవేణి చిలుకలయ్య, జునుగురు రామన్న, కామెర దుర్గయ్య, కోడి జుట్టు సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**
కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి డి. శివాజీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి, గంగ్రత్ రమేష్, సిరికొండ రమేష్, గాజుల రవి, నరేష్, మజార్, భద్రతా సిబ్బంది, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న బెల్లంపల్లి పట్టణ కాంట్రాక్టర్ బస్తీ

**- పట్టించుకోని వార్డు కౌన్సిలర్**
**- బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్, మునిసిపల్ అధికారులు**



**బెల్లంపల్లి, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు కాంట్రాక్టర్ బస్తీలో కాలువలు ఏరులై పారుతున్నాయి. చెత్త రోడ్డు మీద పేరుకుపోయి దుర్వాసనకు బస్తి ప్రజలు అల్లాడుతున్నారు కానీ వార్డు కౌన్సిలర్ కన్నెత్తి కూడా చూడరు ఎన్నిసార్లు చెప్పినా బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ పట్టించుకోరు, ఇక బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్లు ఎంతమంది మారినా కానీ కాంట్రాక్టర్ బస్తి కంపు మాత్రం వదలడం లేదు.నడిరోడ్డు మీద గుంతలు తవ్వి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా గాని దాన్ని సరి చేయలేదు, గుంతలు పూడ్చలేదు, అత్యవసర పరిస్థితిలో కనీసం మూడు చక్రాల ఆటో కూడా బస్తీలోకి రాక గతంలో ఇద్దరి ప్రాణాలు పోయినా కానీ పట్టించుకోని మునిసిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్. అసలు కాంట్రాక్టర్ బస్తి బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఉందా లేదా ఏదైనా గుట్ట కింది మారుమూల అడవిలో ఉందా అర్థం కావడం లేదు అని వాపోతున్నారు.

### ఉత్పత్తి ఉత్పాదకతకై
## సంస్థ సూచనలు పాటించాలి
**- మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ చైర్మన్ జి దేవేందర్**



**మందమర్రి, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణి ఉద్యోగస్తులు సంస్థ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ చైర్మన్, ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో మల్టీ డిపార్ట్మెంట్ మెంటల్ సమావేశాలు నిర్వహించాలని సింగరేణి సంస్థ సిఎండి బలరాం ఆదేశానుసారం మంగళవారం ఏరియాలోని కెకె 5 గనిపై నిర్వహించిన మల్టీ డిపార్ట్మెంట్ మెంటల్ సమావేశంలో కమిటీ సభ్యులు, కార్మిక సంఘాలు, అధికారులు పాల్గొని కంపెనీ భవిష్యత్తు, ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లు, లక్ష్యాలను



సాధించడానికి చేయాల్సిన పనులపై కార్మికులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు రక్షణతో దృష్టి సారించింది, నిబద్ధతతో పనిచేసి కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. లక్ష్యాలను అధిగమించేందుకు పనితనాన్ని మెరుగుపరచుకొని లక్ష్యాలను చేరుకోవాలన్నారు. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమం, ఆర్థిక విషయాలను కార్మికులకు అవగాహన కల్పించారు. సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, సలేంద్ర సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, డిజిఎం ఈఎండ్ఎం వై వెంకటరమణ, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, డీజీఎం ఐఈడి రాజన్న, డివై పిఎం ఎండి ఆసిఫ్, కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్ వి ఫాటింగ్, రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారి కార్తీక్ మూడు షిఫ్ట్ ల ఉద్యోగులు పాల్గొన్నారు.

### సీఎం కప్ మండల స్థాయి
## ఆటల పోటీలు ప్రారంభం



**ఇచ్చోడ, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి పోటీలు



ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో సీఎం కప్ కన్వీనర్ లక్ష్మణ్, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంఈఓ కసావత్ బిక్కు లు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ పోటీలు విద్యార్థుల్లో క్రీడా ఆసక్తిని పెంచేందుకేనని కాబట్టి గెలుపు ఓటములను చూడకుండా విద్యార్థులు స్నేహపూర్వక భావంతో ఈ పోటీలలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ జెడ్పిహెచ్ఎస్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ , వివిధ పాఠశాల పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు బదిలీలు సహజం
**- బదిలీపై వెళ్లిన ఎంఈఓ కు సన్మానం**



**తిర్యాణి డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**
తిర్యాని మండల విద్యాశాఖ అధికారిగా పని చేసి కాసిపేట మండలానికి బదిలీపై వెళ్లిన సందర్భంగా మంగళవారం తిర్యాని మండల ఉపాధ్యాయులు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.ముందుగా ఎంఈఓ వెంకటేశ్వర స్వామితో పాటు అలాగే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజం అని అయితే ఎక్కడ ఎంత కాలం పని చేసామన్నది ప్రధానం కాదని ఉద్యోగులు పని చేసిన చోట చేసిన సేవనే వారికి గుర్తింపు నిస్తుందన్నారు.వెంకటేశ్వర స్వామి గత 5 సంవత్సరాలుగా పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి, ఎంతో కృషి చేశారని కొనియాడారు.అనంతరం బదిలీపై వెళ్లిన ఎంఈఓ వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ తిర్యాని మండలంలో ఎంఈఓ గా పనిచేయడం తనకు ఎంతో సంతృప్తి నిచ్చిందని అందరి సహకారంతో తన విధులను విజవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తిర్యాని,కన్నెపల్లి ఎంఈఓ కె అంజయ్య, సేదమకి రాము,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఎంఆర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్ల సమస్యలను
## ప్రభుత్వం పరిష్కరించాలి

**భైంసా రూరల్,డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**
చాలీ చాలని జీతంతో ప్రజా ఆరోగ్య రక్షణకై రేయింబవళ్లు పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని భైంసా మండల ఆశా వర్కర్ల సంఘం ప్రతినిధి మర్కంటి విజయ తెలిపారు.అంతేకాకుండా ప్రభుత్వం తమకు గౌరవ వేతనంగా 18 వేల రూపాయలను అందించి తమ సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని తెలిపారు.ఆశ వర్కర్ల సమస్యలను సాధనకై హైదరాబాద్ ధర్నాకు వెళుతున్న ఆశ వర్కర్లను పోలీసులు నిర్బంధించడం అన్యాయమని అన్నారు.



### జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి
## నాగబాబుకు శుభాకాంక్షలు
**-సుంకేట మహేష్ బాబు**

**భైంసా టౌన్,డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**
జనసేన పార్టీలో చేసిన విశేష సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబును రాష్ట్ర మంత్రి వర్గంలో తీసుకుంటున్నామని ప్రకటించడం శుభపరిణామం అని జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు తెలిపారు.అంతేగాకుండా నాగబాబు తన అద్భుతమైన మేధస్సుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర,దేశ అభివృద్ధికి ఉపయోగిస్తారని,బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చూస్తారని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.




## దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**
దివ్యాంగుల దినోత్సవాన్ని సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరాంపూర్లోని సి ఈ ర్ క్లబ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. శ్రీరాంపూర్ పరిసరాలలో ఉన్న వివిధ పాఠశాలల నుంచి వచ్చిన దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను కూడ నిర్వహించినారు.ఈ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి బహుమతులను ఇచ్చినారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాలతి మాట్లాడుతూ, పిల్లలందరినీ ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, కావున ఉపాధ్యాయులు అందరూ పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**

గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలో 24 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 8080 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి నియమించిన ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు శిక్షణలు అందించాలని సూచించారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు ఏర్పాట్లను చేసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు డిసెంబర్ 15 (ఆదివారం) ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30 వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, అలాగే 16న (సోమవారం) ఉదయం 10.00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లు, త్రాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం ఆయా రూట్లలో అవసరమైన బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పరీక్షలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆర్డీఓ రత్నాకళ్యాణి, పబ్లిక్ సర్వీస్ రీజినల్ కోఆర్డినేటర్ పీజి రెడ్డి, విద్యాశాఖ అధికారి పి. రామారావు, ఆర్ఐఓ పరశురాం, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రామ్మోహన్, నిర్మల్ పట్టణ, గ్రామీణ తహసిల్దార్లు రాజు, సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి భార్య రూపంలోనే తెలంగాణ తల్లి

**-బోథ్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్**

**తలమడుగు డిసెంబర్ 10 సూర్య మేజర్:**



ఒక తల్లిని మార్చిన చరిత్ర ఎక్కడ లేదని మార్చిన వాళ్ళు నాశనమైపోతారని బిఆర్ఎస్ బోథ్ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ బోథ్ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమంలో ఎన్నో కష్టాలు వచ్చినా తెలంగాణ తల్లి కాపాడిందని నమ్ముతూ అలాంటి తల్లిని మార్చారు ఆనాడు కెసిఆర్ ఆధ్వర్యంలో నిలుచోపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్నిమార్చేసి బిఆర్ఎస్ ఆనవాలు లేకుండా చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ తల్లి, సోనియాగాంధీ తల్లి, రేవంత్ రెడ్డి భార్య రూపంలో తెలంగాణ తల్లిని తీసుకురావడంలో బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి నెత్తిపై ఉన్న కిరీటాన్ని లేపేస్తివి, ఒడ్డాణం కొట్టేస్తివి, మెడలలో ఉన్న హారాన్ని తీసేస్తివి ఒక బోసిపోయిన తెలంగాణ తల్లిగా మార్చేసిన ఆ విగ్రహాన్ని నిన్ను ఎప్పుడు కూడా రాష్ట్ర ప్రజలు నమ్మరని అన్నారు. ప్రజా పాలన అని చెప్పుకోవడం కదు ప్రజాపాలనంటే ప్రజల యొక్క ఆమోదయోగ్యంగా ఉండాలి ఈరోజు తెలంగాణ ఆడపడుచుల నమ్మకం ఆడపడుచుల ప్రత్యేకత నిదర్శనం తెలంగాణ తల్లి చేతులో బతుకమ్మ ఉండాలి ఎందుకంటే తెలంగాణ ఆడబిడ్డలకు తెలంగాణ ఎంతో ప్రత్యేకత కల్పిస్తుంది మన భారతదేశంలో ఎక్కడున్నా మన ఆడబిడ్డలు రాష్ట్రంలో 15 రోజులపాటు భక్తి పెట్టెలతో నిష్టతో చాలా గౌరవంగా బతుకమ్మ పండుగను పురస్కరించుకుంటారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టి మీ సోనియా గాంధీ లాగా కాంగ్రెస్ ముద్ర చేతి గుర్తుతో ఉన్న విగ్రహాన్ని తీసుకురావడం ఇది మంచిది కాదు రేవంత్ రెడ్డి తెలంగాణ ఆడపడుచుల ఉసురు మీకు తగులుతుందని శాపనర్ధాలు పెట్టారు. రాష్ట్రంలో మొదటి నుంచి ఉన్న దేవతలాంటి విగ్రహాన్ని మళ్లీ పెట్టాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. వద్దురా వద్దురా పాత తెలంగాణ తల్లి విగ్రహమే ముద్దురా అంటూ నినాదాలతో ఓరెక్కించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేష్ నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, ప్రకాష్, సుదర్శన్ రెడ్డి, సునీత రెడ్డి, రాంబాయి, ఆనంద్ రావు,గజానంద్, రమకాంత్, పోచ్చన్న, వెంకట్ రెడ్డి, మహేష్, ఆశన్న, రఘు, రవికాంత్, రమణ, నాగరెడ్డి, రామ్ కిసాన్,వమన్, ప్రకాష్ రెడ్డి, అజయ్, నర్సింలు, మల్లేష్, చందు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం

# భోజనం అందించాలి

**బోథ్, డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో మంగళవారం ఎంపీడీవో రమేష్ తో కలిసి ప్రత్యేక అధికారి వాజిద్ అలీ ఆహార నాణ్యత తనిఖీనిర్వహించారు. ముందుగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వాజిద్ అలీ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పేర్కొన్నారు. అలాగే నాసిరకం కల్తీ పదార్థాలకు



దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. అంతేకాకుండా ఆహార నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రతిరోజు విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించే విధంగా చూడాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ క్రమంలోనే సీఎం కప్ క్రీడల నిర్వహణ సందర్భంగా మండల వ్యాప్తంగా పాల్గొన్న విద్యార్థులకు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్వోర్మెంట్ డిటి రామారావు, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామ పాఠశాలకు

# ప్లేట్స్ గ్లాస్స్ అందజేత

**తలమడుగు నవంబర్ 10 సూర్య మేజర్ న్యూస్:**



సామాజిక సేవ చేయడం వల్ల నాకు ఎంతగానో సంతోషం కలుగుతుందని సామాజిక సేవకులు మౌనిష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని నందిగామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనానికి ప్లేట్స్ లేకపోవడంతో ఆయనకు తెలిసిన వెంటనే సొంత డబ్బులతో ప్లేట్స్ గ్లాసుల ను మంగళవారం రోజు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి, నాయకులు కేదరేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసి బాబన్న, ఎస్ఎంసి చైర్మన్ గిరిజ, ప్రధానోపాధ్యాయులు పవర్ భీంరావు, దివాకర్ గ్రామ పాటేల్ లక్ష్మణ్, పసిరాం గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**జన్నారం, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని అపవిత్రం చేయడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలు మెచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే దాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం విధంగా తయారు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఇంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సిల్వ జనార్ధన్, జిల్లా మండల నాయకులు బాలస్వామి శ్రీనివాస్ గౌడ్, జాడి గంగాధర్, పేరం శ్రీనివాస్, మున్వర్ అలీఖాన్, సుతారి వినయ్ కుమార్, బాణావత్ రాములు నాయక్, జునుగురు మల్లయ్య, జంగం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ప్రజల మన్ననలు పొందుతున్న జన్నారం తాజా మాజీ ఎంపీటీసీ

**జన్నారం,డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్ :**
మనసుంటే మార్గం ఉంటది, మనసే లేకుంటే మార్గం ఉండదనే విషయాన్ని గుర్తించి ముందుకు సాగుతున్నాడు ఓ మాజీ ప్రజా ప్రతినిధి. అంతేకాకుండా వర్షపు నీరు ఓ మనిషితో ఇలా చెప్పిందట, నేను గంగలో కలిస్తే పవిత్ర జలం, వ్యర్థ నీళ్లలో కలిస్తే మురుగునీరు, సముద్రంలో కలిస్తే ఉప్పునీరు, భూమిలో ఇంకితే త్రాగునీరుగా వస్తాను. ఓ మనిషి నా పరిస్థితే నీకు కూడా... నీవు కలిసి ఉన్న వ్యక్తులను బట్టి మాత్రమే నీవు ఎలాంటి వాడో



నిర్ణయిస్తారు. ఈ కోవలోకి సమాజంలో కొందరే వస్తారు, అన్ని జీర్ణించుకుని, మనస్సుల అంతరాత్మను కనుగొని, అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకొని ముందుకు సాగుతున్నాడు. ఆ వ్యక్తి ఎవరో కాదు తాజా మాజీ జన్నారం ఎంపీటీసీ మహమ్మద్ రియాజుద్దీన్. అతను ఏ పార్టీలో ఉన్న మనస్ఫూర్తిగా, నమ్మిన వ్యక్తిగా ఉంటూ ప్రజాక్షేత్రంలో ఉంటూ, ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ మనోధైర్యాన్ని కల్పిస్తూ ముందు వరుసలో నిలుస్తున్నాడు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ఇక్కడికి వచ్చి ప్రజా ప్రతినిధిగా గెలిచి, ప్రజల నాడిలో నిలిచిపోయాడు. ఎంపీటీసీగా ఉంటూ తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కలిసిమెలసి గ్రామాభివృద్దే ధ్యేయంగా ముందుకు నడిచిన వ్యక్తి రియాజుద్దీన్ అని చెప్పక తప్పదు. ఇతని మళ్లీ ప్రజాక్షేత్రంలో ఉండాలనే ఆలోచనతో, త్వరలో జరగనున్న స్థానిక సమరంలో జన్నారం సర్పంచ్ గా రంగంలో ఉండటానికి సిద్ధమయ్యారు. జన్నారం పంచాయతీ రిజర్వేషన్ ఏదైనా పోటీలో ఉంటానని, స్థానిక ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ ఆశీస్సులతో, ప్రజల ఆదరాభిమానాలతో గెలిచి జన్నారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సూర్య మేజర్ న్యూస్ తో రియాజుద్దీన్ తెలిపారు.

## సీఎం కప్ పోటీలు అదరహో

**తలమడుగు డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ ఆటల పోటీలను గ్రామాల్లో ఉన్న ఆటగాళ్లను గుర్తించడంతోపాటు వాళ్లకు మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో ఆటలు ఆడడానికి ఓ మంచి సువర్ణ అవకాశంగా సీఎం కప్ పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గత కొన్ని రోజులుగా



గ్రామస్థాయిలో ఆడి గెలిచిన జట్టులను ఆటగాళ్ల ను మంగళవారం రోజు తలమడుగు మండలంలోని బరంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ పోటీలను నిర్వహించారు. బరంపూర్ పాఠశాల అంతా పిల్లలతో యువకులతో ఓ పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ అభిజ్ఞాన్ వాల్వియా ప్రారంభించడం జరిగింది. అధికారులు ప్రజాప్రతినిధులు వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న ఆటగాళ్లను




రాష్ట్రస్థాయిలో ఆడించేలా ఈ పోటీలు నిర్వహించడం ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమం ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములై మీ ప్రతిభను చూపించాలని ఆటల వల్ల మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని విద్యతో పాటు ఆటల పోటీల్లో కూడా విద్యార్థులు రాణించాలని అన్నారు. గేమ్స్ కోటలో సైతం ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. గెలుపొందిన జట్టులకు తహసిల్దార్ ఎంపీడీవో అధికారులు బహుమతులను అందజేయడం జరిగింది. మెడల్స్ తో కప్పులతో ఆకట్టుకున్న విద్యార్థులు. ఈ కార్యక్రమంలో ఏడి గజేందర్, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా స్పోర్ట్స్ అధికారి పార్థసారథి, తహసిల్దార్ రాజ్ మోహన్ ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంఈఓ వెంకట్ రావు బరంపూర్ ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యూష,మాజి జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి, బాబన్న, సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, గ్రామ పెద్దలు కేదారేశ్వర్ రెడ్డి, సామాజిక సేవకులు మౌనిష్ రెడ్డి,విడిసి చైర్మన్ శ్రీనివాస్, స్థానిక పంచాయతీ కార్యదర్శి అనిల్ ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఉపాధ్యాయులు మహేందర్ యాదవ్ పిటి లు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార సంఘ బ్యాంకులో ఏటీఎం ఏర్పాటుకు స్థల పరిశీలన

**తిర్యానీ డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**
తిర్యాణి మండలంలోని జిల్లా సహకార బ్యాంకులో ఎటిఎం ఏర్పాటుకు మంగళవారం రోజున ఆ సంస్థ జనరల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డిస్టిక్ జనరల్ మేనేజర్ పి వెంకటస్వామి తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 10వ తారీకు లోపు తిర్యానీ సహకార బ్యాంకులో ఏటీఎం ఏర్పాటు పూర్తవుతుందని మండల ప్రజలు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అనంతరం గతంలో మరణించిన నేరెళ్ల సతీష్ గౌడ్ సంబంధించిన పీఎం జె జె వై జీవిత బీమా రెండు లక్షల రూపాయల చెక్కును అతని సతీమణి మాధవికి అందజేశారు. ఏటీఎం ఏర్పాటులో భాగంగా మొదటి సారి మండలానికి విచ్చేసిన బ్యాంకు ఉన్నత అధికారులను తిర్యాణి పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎంపీఓ

**చింతలమానేపల్లి,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ పోటీలను మంగళవారం ఎంపిఓ సుధాకర్ రెడ్డి అలాగే సీఎం కప్ పోటీలకు ముఖ్య అతిథులుగా తహసిల్దార్ మునావర్ షరీఫ్, ఎస్సై ఇస్లావత్ నరేష్ విచ్చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కబడ్డీ ఆటలు ఆడారని ఎంపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజ్, మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్, కార్యదర్శి ఇంగాని ఇస్తారి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శీర్షిగాం భీమాయ్యాక్ జాతర పోస్టర్ విడుదల

**జైనూర్ డిసెంబర్ 10 మేజర్ సూర్య న్యూస్**
జైనూర్ శీర్షిగాం భీమాయ్యాక్ జాతర పోస్టర్ ను జైనూర్ మార్కెట్



కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాత్, కోలాం సంఘం నాయకులు విడుదల చేసారు మంగళవారం మార్కెట్ శాఖ కార్యాలయంలో పోస్టర్ విడుదల అనంతరం వారు మాట్లాడుతూ కోలాం ఆదివాసుల ఆరాధ్య దైవం భీమాయ్యాక్ పూజలను ప్రతి సంవత్సరం మార్గ శిర మాసం సట్టి నెలలో ఈ పూజలు చేస్తారు. ఆసిఫాబాద్ మండలం షేకన్ గొంది అటవీ ప్రాంతంలో ఉన్న ఈ శీర్షిగాం దేవస్థానంలో 12, 13 తేదీలలో గురువారం మహా పూజ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాకుండా మహారాష్ట్ర నుండి కూడా ఆదివాసులు తరలిరావడం జరుగుతుంది. భీమాయ్యాక్ దీవెనలు ఆదివాసి సమాజం పై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో కోలాం సంఘం అధ్యక్షులు ఆత్రం భుజంగ్ రావ్,కోలాం సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాండడి లింగుగారు,కనక గంగారాం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం భుజంగ్ రావ్ కోలాం సంఘం నాయకులు సిడం చిన్ను, ఆత్రం పొచ్చిరాం, మాడవి ముత్తాలు పాల్గొవడం జరిగింది.

## తిర్యాణి ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

**తిర్యాని డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**
తిర్యాణి మండలంలో మంగళవారం రోజున సీఎం కప్ క్రీడ పోటీలు హట్ట హసంగా ప్రారంభమయ్యాయి తిర్యానీ ఎంపీడీవో మల్లేష్, స్థానిక తాసిల్దార్ పల్లెర్ల సూర్యప్రకాష్ తో కలిసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ



క్రీడాకారుల్లో నైపుణ్యం వెలికితీయడానికి సీఎం కప్ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు. క్రీడల వల్ల శరీరక మానసిక ఉల్లాసం కలిగి యువకులు ధృడత్వంగా తయారవుతాయారు అవుతారని తెలిపారు. క్రీడలతో క్రమశిక్షణ ఏర్పడుతుందని స్నేహం భావం పెంపొందడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో జిల్లా స్థాయిలో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఎంఈఓ అంజయ్య, ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, శంకర్, గోపాల్, పి డీ లు గుండం లక్ష్మణ్, మడావి షేకు, పీటీలు బ్రహ్మం, శ్రీనివాస్, సుభాష్, సుమలత, క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గ్యారడి ప్రజలకు అర్థమైంది బిజెపి పార్టీ నాయకులు

**తిర్యాణి డిసెంబర్10 సూర్య మేజర్ న్యూస్**
తిర్యాణి మండలంలో మంగళవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గ్యారడి పై బిజెపి పార్టీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆసిఫాబాద్ లో జరిగే సమావేశానికి బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గ్యారడి ప్రజలకు అర్థమైందని. పేర్కొన్నారు. 6 గ్యారంటీలు 66 అబద్ధాలు అనే నేను అతనితో ఈరోజు బీజేపీ పార్టీ ఆసిఫాబాద్లో నిర్వహించబోయే కార్యక్రమానికి మండలంలోని కార్యకర్తలంతా బైకులతో బయలుదేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు సారా రమేష్ గౌడ్, పులి వెంకటేష్, గేడం, సుభాష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
బుధవారం 11 డిసెంబర్ 2024

## ఎస్.బి.ఐ.ఎ.టి.ఎం.ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా

### - కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.టి.ఎం. ను సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం బ్యాంక్ రీజనల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్తాతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో ఎ.టి.ఎం.ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా





కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన ఎ.టి.ఎం. ఉద్యోగులకు, అధికారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, జిల్లా కలెక్టరేట్ కు వచ్చే వారికి, ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ విజయ్ భాస్కర్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి,జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, బ్యాంకు మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోనోకార్పస్ చెట్లను తొలగిస్తున్న జిల్లా యంత్రాంగం

### - ఈ ఫలితం ఎంసిపిఐ(యు)పార్టీ, ఎఐఎఫ్డిఎస్ నిరంతర పోరాటం ఫలితమే

**బెల్లంపల్లి,డిసెంబర్10,సూర్యమేజర్ న్యూస్:**

ఎంసిపిఐ(యు) పార్టీ మంచిర్యాల జిల్లా జిల్లా కార్యదర్శి,అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య( ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి) సబ్బని రాజేంద్రప్రసాద్ మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కోనోకార్పస్ చెట్లను తొలగించాలని,వీటి వల్ల ప్రజలకు,విద్యార్థులకు ప్రమాదం ఉందని ఎంసిపిఐ(యు) పార్టీ,ఎఐఎఫ్డిఎస్ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు, వృక్ష,జియాలజిస్టు శాస్త్రజ్ఞులతో సహా ఎంతో మంది మేధావులు వాటివల్ల చర్మ,శ్వాస,భూగర్భ జనరుల సమస్యలతో పాటు ఇతర మానవాళికి ముప్పు వాటిల్లే వ్యాధులు వస్తాయని పత్రికా, సోషల్ మీడియా ముఖంగా విన్నవిస్తున్న,జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న



పట్టించుకోని జిల్లా యంత్రాంగం,గత రెండు రోజులుగా వాటిని తొలగించడం హర్షణీయమని,కానీ వాటిని నామమాత్రంగా కాకుండా కూకటి వేళ్ళతో పెకటించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఫారెస్ట్ కన్జర్వేటర్,మున్సిపల్,ఫారెస్ట్,రెవిన్యూ సంబంధిత అధికారులకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయా కార్యాలయల ముందు ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇచ్చామని,అధికారులు ఇప్పటికైనా అర్థం చేసుకొని పూర్తిగా తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నామని అన్నారు.

## జాతీయ రహదారి ప్రక్కన గల సర్వీసు రోడ్డు కోసం గ్రామస్తుల ఆందోళన

**సోన్, డిసెంబర్10 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన గల సర్వీస్ రోడ్డు కోసం గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు. 44వ జాతీయ రహదారి వెడల్పులో భాగంగా గ్రామంలో ఫ్లై ఓవర్ నిర్మించారని దీంతో సర్వీస్ రోడ్డు లేకుండా రహదారిని ఏర్పాటు చేశారని వాపోయారు. గతంలో ఉన్న సర్వీస్ రోడ్డును రహదారిలో కలపడం వలన గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారి అధికారులు యధావిధిగా సర్వీస్ రోడ్డు ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.

### - గ్రామస్తులతో మాట్లాడిన డీఎస్పీ, తహసీల్దార్

జాతీయ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో సర్వీస్ రోడ్ లేక ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న డీఎస్పీ అల్లూరి గంగారెడ్డి, తహసీల్దార్ మల్లేష్ అక్కడికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. సర్వీస్ రోడ్డు వదిలేస్తేనే ఆందోళన విరమిస్తామని గ్రామస్తులు చెప్పడంతో విషయాన్ని ఎన్ హెచ్ ఎ ఐ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత కాంట్రాక్టర్ సర్వీస్ రోడ్డు వెంట వాహనాలు వెళ్లకుండా భారీ డివైడర్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ముందస్తు చర్యగా సోన్ సీఐ నవీన్ కుమార్, ఎస్సై గోపి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఆందోళనలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రారంభమైన మండల స్థాయి సీఎం కప్ క్రీడల పోటీలు

### - ప్రారంభించిన జెడ్పి సిఈఓ గోవింద్

**సోన్,డిసెంబర్10 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన జెడ్పి సీఈవో గోవింద్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడలు విద్యార్థుల శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. మొదటి రోజు కోకో, యోగ పోటీలు నిర్వహించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ ఎం పి ఓ షేక్ కలీం



హైమద్,పీఈటీలు, కార్యదర్శులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోరక్ష మహా పాదయాత్ర చేస్తున్న బాలకృష్ణ గురుస్వామికి ఘనస్వాగతం

సోన్, డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్:

దేశవ్యాప్తంగా గోరక్ష మహా పాదయాత్ర చేస్తున్న బాలకృష్ణ గురుస్వామి బృందం మంగళవారం సోన్ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. గురు స్వామి బాలకృష్ణ మాట్లాడుతూ గోవులను రక్షించే బాధ్యత ప్రతి హిందువుదని అన్నారు. గోమాత



పాదయాత్ర చేస్తూ అయ్యప్ప స్వాములు అందరూ గోవులను రక్షించాలని పాదయాత్రతో కలిసి నడిచారు. సోన్ అయ్యప్ప సేవా సమితి సోను ఐబి నుండి సోన్ బ్రిడ్జి ఆఖరి వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ముత్యపల్లి నరేష్, గురు స్వామి ఓం ప్రకాష్, ప్రశాంత్ స్వామి, గంగాధర్ జోషి, శివ, మామిడాల సంతోష్, గడ్డం నరసయ్య, సత్యనారాయణ, కిరణ్ స్వామి, నవ కాంత్ స్వామి తదితరులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## డా.ఎల్చల దత్తాత్రేయ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన కేటీర్,ఎమ్మెల్సీ కవిత

**తలమడుగు డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామవాసి తెలంగాణ మలిదశ ఉద్యమ నేత ఓయూ జేఏసి అధ్యక్షులు,బిఆర్ఎస్ స్పోక్స్ పర్సన్ డా.ఎల్చల దత్తాత్రేయ జన్మదినాన్ని పురస్కరించుకొని



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్,జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, మాజీ ఎంపి,ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేక్ కట్ చేపించి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కవిత మాట్లాడుతూ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదిస్తూ భవిష్యత్తు తెలంగాణ మనదే పోరాడే ప్రతిఒక్కరిని కచ్చితంగా గౌరవించి సముచిత స్థానం కల్పిస్తామని దత్తాత్రేయకు భరోసా ఇచ్చారు.

## జడ్పీ సీఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్

**నేరడిగొండ డిసెంబర్10సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా జడ్పీ సీఈఓ ను మంగళవారం రోజున మండల



మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్. మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు చేసిన పనుల పెండింగ్ బిల్లులను ఇప్పించి అప్పులపాలైన గిరిజన ఆదివాసీ సర్పంచ్లకు ఆదుకోనేటట్లు కృషి చేయాలని అదిలాబాద్ జిల్లా జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆయన సానుకూలంగా స్పందించి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ తోపాటు మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి కరణ్ సింగ్ సంజు మంగులాల్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**నేరడిగొండ డిసెంబర్10సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో వడూర్ గ్రామానికి చెందిన కళ్లెం రామకృష్ణ వడూర్ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంగళవారం రోజున ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముఖ్య కారణమన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు బొడ్డుగంగారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడు రవి యూత్ అధ్యక్షులు బద్దం పూత రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలశంకర్ కుంట శంకర్ నవీన్ రమేష్ రెడ్డి కుర్మే మహేందర్ గూడూరు వంశి రెడ్డి అరుణ్ రెడ్డి రాజురెడ్డి రామ్ లక్ష్మణ్ అబుద్ మహమ్మద్ తదితరులు ఉన్నారు.



# శ్రీరాంపూర్‌లో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శ్రీరాంపూర్,డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి సేవ సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో శ్రీరాంపూర్ సేవ అధ్యక్షురాలు ఎల్ మాలతి, డీజీ ఎం పి అరవిందరావు ఆధ్వర్యంలో, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సి ఈ ఆర్ క్లబ్ శ్రీరాంపూర్ నందు ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా




సేవా అధ్యక్షురాలు మాలతి కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ, సింగరేణి సేవా సమితి 2000 డిసెంబర్ 10న ఆవిర్భవించడం జరిగిందని, దీని ద్వారా సింగరేణి వ్యాప్తంగా అనేక మంది యువతి-యువకులకు టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మోటార్ డ్రైవింగ్, హెవీ డ్రైవింగ్,వోల్వా డ్రైవింగ్ కోర్సులలో




శిక్షణ ఇచ్చి వారి కుటుంబానికి కావలసిన ప్రోత్సాహకాన్ని అందిస్తుందని అన్నారు.సింగరేణి సేవా సమితి ద్వారా శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటి వరకు అనేక మంది యువతీ యువకులు స్వయం ఉపాధి సాధించడం జరిగిందని అన్నారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందచేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సీనియర్ పిఓ పి కాంతారావు , ఏఐటీయూసీ నాయకులు కొట్టే కిషన్ రావు, సేవ సెక్రటరీ కొట్టే జ్యోతి,సేవా సభ్యురాళ్లు శిరీష , రజిత, మల్లీశ్వరి, వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకురాళు ,, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

### - కాంగ్రెస్ నాయకులు గందె రాంచందర్

**మందమర్రి,డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్.** ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన సారంగపల్లి గ్రామానికి చెందిన శెట్టి వనితకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 19000 రూపాయల చెక్కును మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించడానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రజా ప్రభుత్వం



పని చేస్తుందని, పేద మధ్యతరగతి ప్రజలకు సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని, దీనిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఒడ్నాల కొమురయ్య, కమల మనోహర్ రావు, కాంగ్రెస్ నాయకులు రాయమల్లు, కొట్రంగి పున్నం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నోముల రాజేందర్ గౌడ్

**మందమర్రి,డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్.** మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నోముల రాజేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఇటీవల ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో 3806 ఓట్లు సాధించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసినందుకు తనను గుర్తించిందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని



తెలిపారు. తన గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలకు, విజయానికి కారకులైన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాజేందర్‌ను అభినందించారు.

## శిశు మందిర్ పాఠశాలకు బీరువా విరాళం

**కుబీర్,డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్** కుబీర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు అనిత 13వేల రూపాయల విలువ చేసే బీరువాను పాఠశాలకు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మండ్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.



## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కులాంతర వివాహం

**భైంసా రూరల్,డిసెంబర్ 10సూర్య మేజర్ న్యూస్** బాసర పుణ్య క్షేత్రంలో కులాంతర వివాహం చేసుకున్న భైంసా మండలం చచుంద్ గ్రామం రజక కులానికి చెందిన ఎస్.అపర్ణ(23)అదే గ్రామానికి చెందిన ఇ.శ్రీహరి(26)ముదిరాజ్ కులానికీ యువకునితో వివాహం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నూతన వధూవరులను అదిలాబాద్ జిల్లా బీసీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు సుంకెట పోశెట్టి వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో కులగజ్జి పోవాలంటే కులాంతర



వివాహాలు జరగాలని ఆనాడే డా.బాబా సాహెబ్అంబేద్కర్ సందేశాన్ని ఇచ్చారని అన్నారు.కావున కుల నిర్మూలన జరగాలంటే కులాంతర వివాహాలు జరపాల్సిన నైతిక బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చుచుంద్ గ్రామ రజక సంఘం నాయకులు సూర్యవంశీ సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నుండి శబరీగిరీశుడి దర్శనానికి బయలుదేరిన అయ్యప్ప భక్తులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లిలో అయ్యప్ప మాల దీక్షా ధారణ చేపట్టిన అయ్యప్ప స్వాములు మండల కాలం పూర్తైన అయ్యప్ప స్వాములు బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఇరుముడులను భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని మంగళవారం రోజున పూర్తిచేసుకుని శబరి గిరీష్యుడి దర్శనార్థం బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ఆదివారం రోజు అయ్యప్ప స్వాములతో పాటు వారి కుటుంబ సభ్యులు సైతం ఇరుముడుల ఉత్సవంలో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఇరుముడిలో ఉత్సవ కార్యక్రమంలో పూజారి కుటుంబరావు శర్మ తోపాటు సహ పూజారి కోటేశ్వరరావు శర్మ తమ 40 రోజుల మండలకాల దీక్షలో చేపట్టిన నిష్టను శబరిగిరీసుడి టెంకాయలో నెయ్యి రూపంలో అయ్యప్పకు అభిషేకం కోసం నెయ్యిని నియమ నిష్ఠలతో పోయడం జరిగింది. శబరిగిరీసుడు దర్శనార్థం వెళ్లిన వారిలో బోర్కుట్టి లక్ష్మణ్ గురుస్వామితో పాటు ఆయన శిష్య బృందం కారుకూరి సదానందం,చీర్ల రామిరెడ్డి, దుర్గం పున్నం చందు, బోర్ కుట్టి శివకుమార్ లతో పాటు వారి కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్వాడీల పాత్ర కీలకం

**వాంకిడి డిసెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్** బాల్య వివాహాలను నిర్మూలించడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమని జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో బాలల సంరక్షణ, చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యాక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిరోదక చట్టం 2006 ప్రకారం అమ్మాయి వయస్సు 18 ఏళ్లు, అబ్బాయి వయస్సు 21 ఏళ్లు ఉండాలని అన్నారు. నిర్దేశిత వయస్సు లోపు పెళ్లి చేస్తే చట్ట రీత్య నేరమవుతుందని వివరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, పెళ్లి చేసినా రూ.లక్ష జరిమానతో పాటు మూడేళ్ల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఆంగన్వాడీ టీచర్లు గ్రామాల్లో మహిళలకు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో రెబ్కా, సూపర్వైజర్లు లత, కుమారి, భారతి, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ దుర్గం పితాంబర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**శ్రీరాంపూర్, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆశ వర్కర్లు మంగళవారం నస్పూర్ పిహెచ్సీలో, నల్ల బ్యాడ్జిలు ధరించి నరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన నిరసనను పోలీసులు అడ్డుకోని అక్రమంగా అరెస్టులు చేశారని, మహిళలు అని చూడకుండా ఆసభ్యకరంగా ప్రవర్తించడం దారుణమన్నారు. గతంలో కాంగ్రెస్ లీడర్లు ఇచ్చిన హామీనే అమలు చేయమంటున్నామని, తెలిపారు.ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలనే అమలు చేయమంటున్నామని, వేరేది అడగడం లేదని అన్నారు.అమలు చేయకుంటే పోరాటలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అకుల వాణి, పిఎచ్సీ లీడర్స్ సట్ల సధ్యారాణి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

